# ఎస్ ఆర్ హోటల్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్

**యువత సొంత వ్యాపారాల వైపు మొగ్గు చూపాలి**
**- శామీర్ పేట్ మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్**



**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగష్టు 05:** యువత సొంత వ్యాపారాల వైపు మొగ్గు చూపాలని శామీర్ పేట్ మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్ అన్నారు. సోమవారం శామీర్ పేట్ గ్రామంలో ఎస్ఆర్ హోటల్ ను శామీర్ పేట్ మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్ మాజీ ఎంపీటీసీ డప్పు సాయి బాబా లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ యాదవ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు కూడ అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించాలని సూచించారు. కస్టమర్లను ఆకట్టుకునేలా మంచి రుచికరమైన ఆహారం అందజేయాలని తెలిపారు. ఎంతో శ్రమతో ముందుకు వచ్చి ఎస్ఆర్ హోటల్ ను పెట్టిన యజమాని సురేందర్ ను అభినందించారు. అనంతరం యజమాని సురేందర్ మాట్లాడుతూ కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందించడమే తమ ధ్యేయమని తెలిపారు. మా హోటల్ లో సామాన్య ప్రజలకు కూడ అందుబాటులో ఉండే విధంగా నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమ్మిన పూలమ్మిన అంటూ పాత డైలాగ్ తో మల్లారెడ్డి ప్రచారం





**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగష్టు 05:** మాజీ మంత్రి మల్లారెడ్డి మరో సారి పాత డైలాగ్ రిపీట్ చేస్తూ సత్తా చాటుకున్నారు. మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చెట్లు నాటి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న మల్లారెడ్డి బ్యాండ్ కొడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మల్లారెడ్డి డైలాగ్స్ స్టార్ట్ చేయగానే ఆయన కన్నా ముందే సుమారు 400 మంది స్కూల్ పిల్లలందరూ మల్లారెడ్డి పాలమ్మినవ్... పూలు అమ్మినవ్ అంటూ విద్యార్థులు డైలాగులు తో ఒక్కసారిగా అ ప్రాంతమంతా సందడి నెలకొంది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేనెవర్ని ఫేమస్ డైలాగ్ పాలమ్మిన.. పూలమ్మిన అంటూ తనదైన శైలిలో సందడి చేశారు. ప్రతి ఒక్కరి ఇళ్లలో మొక్కలు నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తూము కుంట మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు తూము కుంట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నోముల శ్రీనివాసరెడ్డి వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి కౌన్సిలర్ రజిని వేణుగోపాల్ రెడ్డి ఆశా వర్కర్లు మున్సిపల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసా ఇచ్చే



## సీఎం సహాయ నిధి....

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 05:** చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మాజీ కార్పొరేటర్లు పలు డివిజన్ ల అధ్యక్షులు సీనియర్ నాయకులు హాజరై తొంబై లక్షల పద్దెనిమిది వేల రూపాయల విలువగల 247 సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందన్నారు. గత సంవత్సర కాలంగా ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిన సీఎం సహాయ నిధి చెక్కులను నేడు లబ్ధిదారులకు అందజేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ సురేష్ రెడ్డి దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్ పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్ జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్ బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి పుప్పాల భాస్కర్ రుద్ర అశోక్ పోలే శ్రీకాంత్ దేవరకొండ శ్రీనివాస్ సీనియర్ నాయకులు రఫీ కస్తూరి బాలరాజ్ అడ్వకేట్ కమలాకర్ రవికాంత్ బండారి మహేష్ వెంకట స్వామి దొడ్ల ఆంజనేయులు సిద్ధిక్ శివాజీ అడ్వకేట్ కృష్ణ యాదవ్ రాజ్ కుమార్ ముదిరాజ్ నార్ల కంటి బాలయ్య కిరణ్ యాదవ్ సత్యనారాయణ యాదవ్ బషీరుద్దీన్ షాకీర్ విజయ్ ఫిరోజ్ నదీమ్ ఇమ్రాన్ ముస్కాన్ శన్ను మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న క్రాంతి కాలనీ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 05:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీలో గౌరిగే నర్సింహ కురుమ ఆధ్వర్యంలో ఆషాఢ మాస బోనాలను ఘనంగా సమర్పించారు. కొండ పోచమ్మ బంగారు మైసమ్మ పోచమ్మ అమ్మవార్ల ఆలయాల్లో చిన్న క్రాంతి కాలనీ వాసులు డప్పు చప్పుళ్లతో.. చిందేస్తూ.. బోనం సమర్పించి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మావార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌరిగే నర్సింహ కురుమ సభ్యులు మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాలలో ఆలయ కమిటీ సభ్యులు మంచి ఏర్పాట్లు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరిగె నర్సింహా కురుమ నిలుగొండ వెంకటేష్ గౌడ్ కొడుకుల పల్లి శ్రీనివాస్ బాపిరాజు పోలు విక్రమ్ గౌడ్ వీరమల్ల శివ పటేల్ సంజీవ్ రామరాజు ప్రశాంత్ గౌడ్ ఉమేష్ మల్గ మల్లేష్ కురుమ సంతోష్ కుమార్ రాంరెడ్డి శ్రీనివాస్ చారి రవీందర్ నవీన్ రెడ్డి ప్రవీణ్ కురుమ ప్రవీణ్ యాదవ్ జగదీష్ మల్లేష్ కురుమ శ్రీధర్ యాదవ్ సతీష్ యకస్వామి కురుమ కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ లెక్చరర్స్ ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా ఎండి యాకుబ్ బాబా



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 5:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కృప డిగ్రీ పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యాకూబ్ బాబా మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ను బలోపేతం చేస్తానని జిల్లాలో అధ్యాపకుల సమస్యలను రాష్ట్ర కమిటీకి తెలిపి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన యాకుబ్ బాబాకు టీజేయు జిల్లా అధ్యక్షుడు షా నూర్ బాబా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమాల కృష్ణ తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్తాల శ్రీనివాస్ శ్రీ సాయి కృప డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలంగాణ ప్రైవేట్ కళాశాలల మేనేజ్ మెంట్ జాయింట్ సెక్రెటరీ సింగబోయిన మల్లేశం వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రవణ్ రెడ్డి కృషి ఐటిఐ ప్రిన్సిపాల్ నామోజు రమేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు

## ఆలేరు రెవెన్యూ డివిజన్ తప్పనిసరి

**...గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ చింతకింది మురహరి**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 5:** ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పడడం తప్పనిసరి అని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ చింతకింది మురహరి అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఒకరోజు ఉపవాస దీక్షను సోమవారం చేపట్టారు. ఉపవాస దీక్షకు మద్దతుగా ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చింతకింది మురహరి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చింతకింది చంద్రశేఖర్ చింతకింది వెంకటయ్య మండల అధ్యక్షుడు చింతకింది శివకిరణ్ ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లో స్వచ్ఛ దనం పచ్చ దనం

**మున్సిపల్ కమీషనర్ ఎం డి ఆయాజ్**



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 05:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దనం -పచ్చ దనం కార్యక్రమం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో సోమవారం స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ వార్డులలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డులలో దోమలు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న చోట నీరును పారబోసి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వార్డులలో స్వచ్ఛ దనంపై మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం మెప్మా ఆర్పీలు ఏఎన్ఎంలు ఆశ వర్వర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీ 22వ వార్డులో వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగష్టు 05:** స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు అంబేద్కర్ కాలనీలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాలనీలోని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ వర్షాకాలం లో వచ్చే వ్యాధుల మీద డ్రైడే మీద అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మహోన్నత వార్డ్ కౌన్సిలర్ గుల్లి పూలమ్మ వార్డు స్పెషల్ అధికారి సూపర్వైజర్ రత్నకుమారి ఎఎన్ఎం మంజుల రజిత లు ఆశా వర్కర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

